# 'తిక్కన శిల్పంపు తెనుగు తోట' అని ప్రశంసించినవారు?

డాక్టర్ పి.వి.సుబ్బారావు
సబ్జెక్టు నిపుణులు

ఏపీపీఎస్సీ
డిగ్రీ / జూనియర్ లెక్చరర్స్
తెలుగు
ప్రత్యేకం

## సంప్రదాయ సాహిత్యం

**సూచనలు:**

- డిగ్రీ లెక్చరర్స్, జూనియర్ లెక్చరర్స్‌కు సంబంధించిన తెలుగు సిలబస్‌లో మార్పు లేదు.
- పేపర్ IIలో 150 ప్రశ్నలుంటాయి. ఒక్కో ప్రశ్నకు రెండు మార్కుల చొప్పున 300 మార్కులుంటాయి.
- తెలుగు భాషా సాహిత్యాలూ, బాల వ్యాకరణం, ఛందస్సు, అలంకారాలూ, తెలుగు భాషా చరిత్ర, మాండలికాలపై ప్రశ్నలుంటాయి.
- సాహిత్య విమర్శ, సంస్కృత పంచకావ్యాలు, సంస్కృత వ్యాకరణంపై ప్రశ్నలుంటాయి.
- సంప్రదాయ సాహిత్యంలో నన్నయ నుంచి ప్రబంధ కవులు, దక్షిణాంధ్ర యుగ తంజావూరు రాజ కవులూ, చేమకూర వెంకట కవి, కవయిత్రులపై ప్రశ్నలు అడుగుతారు. వేమన తాత్త్వికత, సమాజంపై వేమన ప్రభావం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం.
- సంప్రదాయ, ఆధునిక సాహిత్యాలపై సమగ్ర అధ్యయనం అవసరం
- జానపద వాఙ్మయంపై ప్రత్యేక దృష్టి ఉంచాలి.
- భాషాశాస్త్రంపై సమగ్ర అవగాహన ఉండాలి.
- సిలబస్ క్షుణ్ణంగా చదివితే అభ్యర్థులు ఇంటర్వ్యూలో కూడా మంచి మార్కులు తెచ్చుకోవచ్చు.

## మాదిరి ప్రశ్నలు

1. 'శ్రీవాణీగిరిజాశ్చిరాయ' అనే నన్నయ భారతంలోని తొలి శ్లోకం ఛందస్సు ఏది?
 1) శ్రీపదం
 2) మంగళ మహా శ్రీ వృత్తం
 3) శార్దూలం 4) వసంత తిలకం
2. 'నన్నయను ఆంధ్ర కవితాగురుడు' అని ప్రశంసించిన కవి?
 1) తిక్కన 2) మారన
 3) ఎర్రన 4) జక్కన
3. 'నన్నయ ఆంధ్ర శబ్ద చింతామణి' గ్రంథాన్ని ఏ భాషలో రాశారు?
 1) ఆంధ్రం 2) ప్రాకృతం
 3) సంస్కృతం 4) సంస్కృతాంధ్రాలు
4. నన్నయ రాసిన శాసనం ఏది?
 1) కనుమలూరు శాసనం
 2) తిప్పలూరు శాసనం
 3) నందంపూడి శాసనం
 4) కోరుమల్లి శాసనం
5. 'ఋషి వంటి నన్నయ రెండో వాల్మీకి' అని ప్రశంసించినవారు?
 1) వీరేశలింగం
 2) విశ్వనాథ సత్యనారాయణ
 3) చిలకమర్తి
 4) తిరుపతి వేంకట కవులు
6. 'కరిభవ్రజాంకుడు' అనే బిరుదున్న కవి?
 1) తిక్కన 2) శ్రీనాథుడు
 3) నారాయణభట్టు 4) నన్నయ
7. శిల్పదృష్టి ఉన్న తెలుగు కవి?
 1) శ్రీనాథుడు 2) తిక్కన
 3) నాచన సోమన 4) ఎర్రన
8. భగవద్గీత తిక్కన భారతం ఏ పర్వంలో ఉంది?
 1) భీష్మ పర్వం 2) ఉద్యోగ పర్వం
 3) కర్ణపర్వం
 4) మహాప్రస్థాన పర్వం
9. 'తిక్కన శిల్పంపు తెనుగు తోట' అని ప్రశంసించినవారు?
 1) సి.ఆర్. రెడ్డి 2) వీరేశలింగం
 3) విశ్వనాథ సత్యనారాయణ
 4) పాటిబండ్ల మాధవశర్మ
10. తెలుగులో తొలి ధర్మశాస్త్ర గ్రంథం 'విజ్ఞానేశ్వరీయం' రచయిత?
 1) మారన 2) మంచన
 3) కేతన 4) బద్దెన
11. 'మడుగు చీరయందు మసిదాకిన ట్లు' అనే జాతీయాన్ని ప్రయోగించిన కవి?
 1) శ్రీనాథుడు 2) తిక్కన
 3) నాచన సోమన 4) ఎర్రన
12. సంవిధాన చక్రవర్తి బిరుదున్న కవి?
 1) నాచన సోమన 2) పోతన
 3) శ్రీనాథుడు 4) ఎర్రన
13. ఉభయ భాషా కవిత్వ ప్రయోగ కుశలుడు అయిన కవి?
 1) తిక్కన 2) శ్రీనాథుడు
 3) నన్నయ 4) పోతన
14. శ్రీనాథుడికి 'కవి సార్వభౌముడు' అనే బిరుదు ప్రదానం చేసిన రాజు?
 1) ప్రోలయ వేమారెడ్డి
 2) వీరభద్రారెడ్డి
 3) చంద్రభూషణ క్రియాశక్తిరాయలు
 4) సాళువ నరసింహరాయలు
15. ప్రథమాంధ్ర ప్రౌఢ ప్రబంధంగా ప్రసిద్ధి చెందిన కావ్యం?
 1) వసుచరిత్ర 2) మనుచరిత్ర
 3) కుమార సంభవం
 4) నృసింహ పురాణం
16. 'నిజము నా భాష కర్ణాట భాష' అని పలికిన కవి?
 1) పోతన 2) కృష్ణదేవరాయలు
 3) కెంపెగౌడ 4) శ్రీనాథుడు
17. మహత్వ కవిత్వ సంపదలకై పోతన కొల్చినది?
 1) అంబ 2) దుర్గ
 3) సరస్వతి 4) విశాలాక్షి
18. 'వాణి నా రాణి' అని ప్రకటించుకున్న కవి రాసిన ప్రబంధం?
 1) రాధామాధవం 2) బిల్హణీయం
 3) శృంగార శాకుంతలం
 4) రాధికా సాంత్వనం
19. రంగనాథ రామాయణం కర్త?
 1) తిక్కన 2) వాల్మీకి
 3) గోన గన్నారెడ్డి 4) గోన బుద్ధారెడ్డి
20. ప్రథమాంధ్ర పురాణం అని దేనికి పేరు?
 1) బసవ పురాణం
 2) మార్కండేయ పురాణం
 3) ఆంధ్ర పురాణం 4) భాగవత పురాణం
21. వృషాధిప శతకకర్త అని ఎవరిని అంటారు?
 1) మారన 2) కేతన
 3) పాల్కురికి సోమన
 4) మంచన
22. కింది వారిలో దేశికవితాచార్యుడు అని ఎవరికి పేరు?
 1) తాళ్లపాక అన్నమయ్య
 2) యథావాక్కుల అన్నమయ్య
 3) పాల్కురికి సోమన
 4) శివదేవయ్య
23. 'ప్రబంధ పరమేశ్వరుడు' అనే బిరుదున్న కవి?
 1) నన్నెచోడుడు 2) పెద్దన
 3) నాచన సోమన
 4) ఎర్రన
24. యతిని విటుడిగా, విటుణ్ణి యతిగా మార్చే ప్రబంధం?
 1) వైజయంతి విలాసం
 2) కవికర్ణ రసాయనం
 3) మన్నారు దాస విలాసం
 4) రాధామాధవీయం
25. 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని మొదటిసారిగా చెప్పినవారు?
 1) పోతన
 2) శ్రీకృష్ణ దేవరాయలు
 3) శ్రీనాథుడు
 4) రఘునాథ రాయలు
26. కింది వాటిలో ఘంట సింగన బిరుదు ఏది?
 1) సహజ కవి
 2) మలయ మారుత కవి
 3) కవిసార్వభౌముడు
 4) నాటక పితామహుడు
27. తెలుగులో మొదటి యక్షగానకర్త ఎవరు?
 1) పింగళి సూరన
 2) అయ్యలరాజు రామభద్రుడు
 3) పొన్నెగంటి తెలగన
 4) కందుకూరి రుద్రకవి
28. 'గతకాలము మేలువచ్చు కాలము కంటెన్' అని పలికిన ప్రాచీన కవి?
 1) నన్నెచోడుడు 2) తిక్కన
 3) నన్నయ 4) పెద్దన
29. ఆంధ్ర మహాభారతంలో ఉన్న 'విజ్ఞయ దురంధరుడు' ఎవరు?
 1) నన్నయ 2) నారాయణభట్టు
 3) తిక్కన 4) ఎర్రన
30. తెలుగు సాహిత్యంలో 'వేమన మొదటి భావ విప్లవ కవి' అని చెప్పినవారు?
 1) సి.పి. బ్రౌన్ 2) ఎన్.గోపి
 3) ఆరుద్ర
 4) రాచపాళెం చంద్రశేఖర రెడ్డి
31. 'వేమన ప్రజాకవి' అని చెప్పినవారు?
 1) జె.ఎ. దుబాయ్
 2) విలియం క్యాంప్‌బెల్
 3) గ్రియర్సన్ 4) సి.ఆర్. రెడ్డి
32. 'కవిరాజ శిఖామణి' అనే బిరుదున్న కవి?
 1) శ్రీనాథుడు 2) నాచన సోమన
 3) పాల్కురికి సోమన
 4) నన్నెచోడుడు
33. 'కవిమల్లుడు' అనే బిరుదున్న కవి?
 1) శ్రీనాథుడు
 2) మల్లికార్జున పండితారాధ్యుడు
 3) నాచన సోమన
 4) అనంతామాత్యుడు
34. పండితారాధ్యుని 'శివతత్త్వసార శతకం' ఏ ఛందస్సులో ఉంది?
 1) కందం 2) తేటగీతి
 3) ఆటవెలది 4) ద్విపద
35. వృషాధిప శతకంలో ఉన్న ఛందస్సు?
 1) ఉత్పలమాల 2) చంపకమాల
 3) మత్తేభం
 4) చంపకోత్పలమాలలు
36. కింది వారిలో సర్వేశ్వర శతక కర్త ఎవరు?
 1) మారద వెంకయ్య
 2) బద్దెన
 3) యథావాక్కుల అన్నమయ్య
 4) కంచర్ల గోపన్న
37. తెలుగులో రామాయణం రాసిన కవయిత్రి?
 1) తాళ్లపాక చిన్నమ్మ
 2) మొల్ల 3) రంగాజమ్మ
 4) రామభద్రాంబ
38. జక్కన ఎవరి ఆస్థాన కవి?
 1) తిరుమల రాయలు
 2) ప్రౌఢ దేవరాయలు
 3) సాళువ నరసింహరాయలు
 4) శ్రీకృష్ణ దేవరాయలు



39. జక్కన విక్రమార్క చరిత్ర కృతిపతి?
 1) అహోబిల నృసింహస్వామి
 2) మారన
 3) వెన్నెయామాత్యుడు
 4) వెన్నెలకంటి సిద్ధయమంత్రి
40. 'సరస సాహిత్య లక్షణ చక్రవర్తి' అనే బిరుదున్న కవి?
 1) జక్కన 2) గౌరన
 3) మారన 4) మంచన
41. సింహాసన ద్వాత్రింశిక కావ్య రచయిత?
 1) కూచిరాజు ఎర్రన
 2) విన్నకోట పెద్దన
 3) కొరవి గోపరాజు
 4) వెన్నెలకంటి అన్నయ
42. రుక్మాంగద చరిత్ర గ్రంథకర్త?
 1) వెన్నెలకంటి సూరన
 2) ప్రాఢకవి మల్లన
 3) కొలని గణపతి దేవుడు
 4) ప్రోలుగంటి చెన్నశౌరి
43. 'అల్లిక జిగిబిగి' ఎవరి కవిత్వ లక్షణం?
 1) పోతన 2) నంది తిమ్మన
 3) అల్లసాని పెద్దన
 4) మారన
44. 'కాంచెన్ వెష్టపుడర్ధయోజనజటాఘాటోత్థ' అనే పద్య పాదం ఏ ప్రబంధంలోనిది?
 1) మనుచరిత్ర 2) ఆముక్తమాల్యద
 3) వసుచరిత్ర
 4) పారిజాతాపహరణం
45. 'ఇందీవరాక్షుడి' పాత్ర ఏ ప్రబంధంలోనిది?
 1) విజయ విలాసం
 2) కళాపూర్ణోదయం
 3) మనుచరిత్ర 4) వసుచరిత్ర
46. మొదటి చారిత్రక వచన గ్రంథం?
 1) నవ చోళ చరిత్ర
 2) ప్రతాపరుద్ర చరిత్ర
 3) సిద్ధేశ్వర చరిత్ర 4) ఏకామ్రనాథ చరిత్ర

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 3 | 2) 2 | 3) 3 | 4) 3 | 5) 2 |
| 6) 3 | 7) 2 | 8) 1 | 9) 3 | 10) 3 |
| 11) 2 | 12) 1 | 13) 2 | 14) 3 | 15) 3 |
| 16) 4 | 17) 1 | 18) 3 | 19) 4 | 20) 2 |
| 21) 3 | 22) 3 | 23) 4 | 24) 2 | 25) 3 |
| 26) 2 | 27) 4 | 28) 3 | 29) 2 | 30) 3 |
| 31) 2 | 32) 4 | 33) 2 | 34) 1 | 35) 4 |
| 36) 3 | 37) 2 | 38) 2 | 39) 4 | 40) 2 |
| 41) 3 | 42) 2 | 43) 3 | 44) 2 | 45) 3 |
| 46) 2 | | | | |

## గతంలో అడిగిన ప్రశ్నలు

1. సాహిత్య రసపోషణుడు ఎవరు?
 1) తిక్కన 2) నాచన సోమన
 3) పెద్దన
 4) రామ రాజ భూషణుడు
2. వసుచరిత్ర కావ్యం అంకితం తీసుకున్న ప్రభువు?
 1) కృష్ణదేవరాయలు
 2) అళియ రామరాయలు
 3) తిరుమల రాయలు
 4) రఘునాథరాయలు
3. పుణ్యకవ్రతమును వర్ణించిన ప్రబంధం?
 1) పారిజాతపహరణం
 2) మనుచరిత్ర 3) ఆముక్తమాల్యద
 4) కళాపూర్ణోదయం
4. సరస్వతీ చతుర్ముఖుల ప్రణయగాథ నుంచి ఉద్భవించిన కావ్యం?
 1) కథా సరిత్సాగరం
 2) కళాపూర్ణోదయం
 3) ప్రభావతీప్రద్యుమ్నం
 4) నీలా సుందరిపరిణయం
5. నిగమశర్మ అక్కను వర్ణించిన కవి?
 1) శ్రీనాథుడు
 2) కందుకూరి రుద్రకవి
 3) తెనాలి రామకృష్ణుడు
 4) మాదయగారి మల్లన
6. నలదమయంతుల మధ్య రాయబారం నడిపింది?
 1) కావ్యనాయిక 2) నాట్యకత్తె
 3) హంస 4) చిలుక
7. ఆటవెలదిని ఆశ్రయించిన శతక కవి?
 1) బద్దెన 2) మల్లియ రేచన
 3) వేమన 4) భాస్కరుడు
8. ఏగతిరచియించిరేనిసమకాలమువారలు మెచ్చరే గదా! అన్న కవి?
 1) రామరాజ భూషణుడు
 2) కూచిమంచి జగ్గకవి
 3) చేమకూర వేంకటకవి
 4) ముద్దు పళని
9. ఆముక్తమాల్యదలో మాలదాసరి కథను చెప్పినవారు?
 1) విష్ణుచిత్తుడు
 2) శ్రీరంగనాథుడు 3) గోదాదేవి
 4) కేశిధ్వజుడు
10. హరిచూడాహరిణాంకవక్రత తన కావ్య లక్షణంగా చెప్పిన కవి?
 1) పోతన 2) దగ్గుపల్లి దుగ్గన
 3) తిమ్మన 4) శ్రీనాథుడు
11. 'వార్ధయందు జగమువర్ధిల్లుచున్నది' అనే వాక్యం ఏ గ్రంథంలోనిది?
 1) వార్తాపత్రికల చరిత్ర
 2) ఆంధ్ర మహాభారతం
 3) రామాయణం 4) నీతిచంద్రిక
12. 'ఆంధ్ర ప్రబంధాల్లో కామశాస్త్రోపాధ్యాయిని' అనిపించుకున్నదెవరు?
 1) రంభ 2) తిలోత్తమ
 3) కలభాషిణి 4) వరూధిని

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 3 | 3) 1 | 4) 2 | 5) 3 |
| 6) 3 | 7) 3 | 8) 3 | 9) 2 | 10) 4 |
| 11) 2 | 12) 4 | | | |